## ప్రజా ఆశీర్వాద సభను

# విజయవంతం చేద్దాం..

- వనమాను గెలిపించడం ముందున్న లక్ష్యం
- కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా కూర్చోబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుదాం:
- మనమందరం చిత్తశుద్ధి, అంకితభావంతో పని చేద్దాం
- పని చేసే వారిని కేసీఆర్ తప్పక గుర్తిస్తరు.. ప్రాధాన్యతనిస్తరు..
- సభలో కార్యకర్తలు,ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి
- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర
- అభివృద్ధి చేశా.. మరోసారి ఆశీర్వదించండి.. ఎమ్మెల్యే వనమా
- ఎమ్మెల్యే వనమా ఇంట ముఖ్య కార్యకర్తలతో సమావేశం



**కొత్తగూడెం, అక్టోబర్30(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెంలో వచ్చే నెల ఐదవ తేదీన జరిగే బీఆర్ఎస్ "ప్రజా ఆశీర్వాద సభ"ను విజయవంతం చేయడం, వనమాను భారీ ఓట్ల మెజారిటీతో గెలిపించడం, కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా కూర్చోబెట్టడమే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుదామని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జిగా వ్యవహరిస్తున్న ఎంపీ రవిచంద్ర కొత్తగూడెంలో సోమవారం ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు. సుమారు 2గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్యే వనమాతో కలిసి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గులాబీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. సభను దిగ్విజయం చేయడం, వెంకటేశ్వరరావును గెలిపించి తిరిగి అసెంబ్లీకి పంపించడం, కేసీఆర్‌ను ముచ్చటగా మూడోసారి సీఎంగా కూర్చోబెట్టేందుకు మనమందరం చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేద్దామన్నారు. క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఉపేక్షించబోమని, బీఆర్ఎస్ కోసం కష్టపడి పనిచేసే వారి వివరాలు తనతో పాటు పార్టీ పెద్దలందరికి ఎప్పటికప్పుడు తెలుస్తుందని, తప్పకుండా గుర్తింపు లభిస్తుందని, ప్రాధాన్యత ఉంటుందన్నారు. మనమందరం మరింత కృషి సల్పి రాజకీయాలలో 50ఏళ్లకు పైగా సుదీర్ఘ ప్రయాణం చేసిన వనమాను భారీ ఓట్ల మెజారిటీతో మరోసారి గెలిపిద్దామని ఎంపీ రవిచంద్ర చెప్పారు. తాను మీ అందరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, అండగా





నిలుస్తానని ఎంపీ వద్దిరాజు అభయమిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేశానన్నారు. తనకు కేసీఆరే నాయకుడని, ఆయన మాట ప్రకారమే, బాటలోనే నడుచుకుంటానన్నారు. ఇది తనకు చివరి ఎన్నికలని, ఆశీర్వదించి గెలిపించాల్సిందిగా కొత్తగూడెం ప్రజలకు వనమా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జెడ్పీ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, పినపాక నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జి కోనేరు సత్యనారాయణ(చిన్ని), కొత్తగూడెం మునిసిపల్ వైస్ ఛైర్మన్ వీ.దామోదర్, బీఆర్ఎస్ ప్రముఖులు కాసుల వెంకట్, మండే హన్మంతరావు, జేవీఎస్ చౌదరి, భీమా శ్రీధర్, భూక్యా రాంబాబు, కొత్వాల్ శ్రీనివాస్, బత్తుల వీరయ్య, లక్కినేని సత్యనారాయణ, రాజుగౌడ్, పూసల విశ్వనాథం, శ్రీరాంమూర్తి, తొట్టి వెంకటేశ్వర్లు, కంభంపాటి దుర్గాప్రసాద్, బరపాటి వాసుదేవరావు, రజాక్, అనుదీప్, కాంపెల్లి కనకేష్ పటేల్, కొసున శ్రీనివాస్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.



## రూప్లా ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

**బూర్గంపాడు, అక్టోబర్30(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో ఉన్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నంత పాఠశాల నందు స్వదేశీ అభివృద్ధి సంస్థ వారి సహకారంతో రూప్లా ఆధ్వర్యంలో స్పోర్ట్స్‌కి సంబంధించిన మెటీరియల్ పాఠశాల విద్యార్థులకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు డాక్టర్ కపిల్ శర్మ, డాక్టర్ అర్చన, హెల్త్ వాలంటీర్ సోడి గంగా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.పద్మావతి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## బీఎస్పీ రెండో జాబితా విడుదల

### పెండింగ్‌లో ఇల్లందు సీటు..

**కొత్తగూడెం, అక్టోబర్30(కెరటం ప్రతినిధి)**

బీఎస్పీ అధినేత్రి కుమారి మాయావతి అనుమతితో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ 2023 అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల రెండో జాబితా ప్రకటించారు. ఈ జాబితాలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించి మొదటి విడతలో కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థిగా యెర్రా కామేష్‌ను ప్రకటించారు. కాగా సోమవారం విడుదల చేసిన 39 మంది బీఎస్పీ అభ్యర్థుల రెండో జాబితాలో పినపాక(ఎస్టీ) వజ్జ శ్యామ్, ఆశ్వారావుపేట్ (ఎస్టీ) మడకం ప్రసాద్, భద్రాచలం(ఎస్టీ) ఇర్పా రవిని ప్రకటించారు. కాగా ఇల్లందుకు సంబంధించిన అభ్యర్థిని ప్రకటించకపోవడతో ఇక్కడ టికెట్ ఆశిస్తున్న ఆశావాహుల్లో నిస్సహాయత నెలకొన్నది.

**బాదావత్ ప్రతాప్‌కు టికెట్ దక్కేనా..?**

బహుజన సమాజ్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న ఉన్నత విద్యావంతుడు, యువకుడు బాదావత్ ప్రతాప్ బీఎస్పీ పార్టీ ఎదుగుదలకు శక్తివంఛన లేకుండా శ్రమిస్తున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని సైతం వదులుకుని ఈ ఎన్నికల్లో బీఎస్పీ తరపున పోటీ చేయాలని ఆశించారు. కానీ బీఎస్పీ మాత్రం ఇల్లందు అభ్యర్థిగా టికెట్ ఎవ్వరికీ కేటాయించకుండా నానుస్తోంది. అధిష్టానం కూడా ఇల్లందు టికెట్‌ను బాదావత్ ప్రతాప్‌కు కేటాయిస్తుందని అందరూ భావించినా టికెట్ కేటాయింపులో ఇంకా పెండింగ్‌లోనే ఉంచడం ఇప్పుడు చర్చకు దారితీసింది. కాంగ్రెస్ పార్టీ అసంతృప్తులను చేర్చుకుని వారిని బరిలో దింపుతారా లేక.. ఆది నుంచి బీఎస్పీ పార్టీకి శ్రమించిన బాదావత్ ప్రతాప్ లాంటి వారిలో పార్టీ సభ్యులకు ఇస్తారా అన్నది వేచి చూడాలి..

# హక్కుల సాధన కోసం ఎన్నికల్లో పోటీ

**కొత్తగూడెం, అక్టోబర్30(కెరటం ప్రతినిధి)**

దేశ వ్యాప్తంగా ఆదివాసులు పోరాడి సాధించుకున్న 5వ షెడ్యూల్లో ఉన్న హక్కులు, చట్టాలు,1/70 చట్టం, పెస చట్టం, అటవీ హక్కుల గుర్తింపు చట్టం ఏజెన్సీలో 100% ఉద్యోగాలు రిజర్వేషన్ అమలు, ఐటీడీలు పునరుద్దరణ, ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడం కోసం జీఓ నెం.3 స్థానంలో చట్టం రూపొందించాలని కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన సంఘ సమావేశం తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, ఆదివాసీ సంఘాల సమన్వయ కమిటీ జాతీయ చైర్మన్ చందా లింగయ్య దొర, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) రాజ్యాంగ బద్ధంగా రాజ్యాధికారం చేపట్టాలని ఆదివాసి ఉద్యమ సంఘాలు,12 ఎస్టి రిజర్వుడు స్థానాల్లో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఉద్యమంగా పోరాడాలని నిర్ణయించినట్టు వారు తెలిపారు. ఆదివాసి ఉద్యమాల్లో గత 10 సంవత్సరాల పని చేసిన అనుభవం కలిగిన ఆదివాసి ఉద్యమకాను పరిశీలించి ఏజెన్సీలో ఎస్టీ రిజర్వుడు స్థానాలలో పోటీ చేయాలని ఎస్టీ సంఘాల ఐక్యవేదిక ఎస్సి/ఎస్టీ/బీసీ మైనార్టీలతో ఏర్పడిన సామాజిక తెలంగాణ వేదిక రాష్ట్రీయ ఆదివాసి ఏక్త పరిషత్, సామజిక పొలిటికల్ ఫ్రంట్, బీఎంపీ పార్టీ వామన్ మెస్రాయ్ నాయకత్వంలో భారత దేశ వ్యాప్తంగా ఏర్పడిన 3వ ఫ్రంట్, భారత పర్యావ పరివర్తన వేదిక, తుడుం దెబ్బ, గొండ్వాన సంక్షేమ పరిషత్, నాయక పోడు సేవా సంఘం, నాయక్ పోడు దెబ్బ, నంగారభేరి లంబాడి హక్కుల పోరాట సమితి, ఎరుకుల హక్కుల పోరాట సమితి ఇతర సంఘాలతో పాటు ఎస్టీ రిజర్వ్ స్థానాలైన 12 అసెంబ్లీ స్థానాల్లో ఆదివాసీల మనుగడ కోసం, ఆదివాసుల హక్కులు చట్టాలు రక్షణ కోసం, ఆదివాసి అభ్యర్థులను అసెంబ్లీ స్థానంలో పోటీ చేస్తున్నామని, మన హక్కులకోసం పోరాడుతున్న మన సంఘాలు బలపరిచిన అసెంబ్లీ అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేసారు .ఏజెన్సీలలో 12 అసెంబ్లీ ఎస్టీ రిజర్వుడ్ స్థానాల్లో పోటీచేస్తున్న అభ్యర్థులు ఇల్లందు నుండి తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, మహబూబాబాద్ నుండి తుడుం దెబ్బ రాష్ట్ర



అధ్యక్షులు వట్టం ఉపేందర్, భద్రాచలం నుండి గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ, కొత్తగూడెం నుండి తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు కొమరం బుచ్చయ్య, పినపాక నుండి తుడుం దెబ్బ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు వర్ష శ్రీనివాస్, వైరా నుండి నంగారా భేరి ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భద్రు నాయక్ పోటీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ నాయక్, ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మోహన్ నాయక్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కేశవ్ నాయక్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు దశరథ్ నాయక్ తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పూనం శ్రీనివాస్, కార్యదర్శి వీరభద్రం, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వేద్దాం కారుకు ఓటు..
# ఇద్దాం అభివృద్ధికి చోటు..

- వారంటీ లేని గ్యారెంటీ కార్డులు మనకు వద్దు-కేసీఆర్ సార్ సంక్షేమ పథకాలే ముద్దు
- బీఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ నాయక్



**ఇల్లందు, అక్టోబర్30(కెరటం ప్రతినిధి)**

భారాసా అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో ఇల్లందు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థినిగా బానోత్ హరిప్రియ నాయక్ సోమవారం ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 1,2,24 వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగానే ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే. టిఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియ హరి సింగ్ నాయక్ మాట్లాడుతూ... గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి చోటు ఇవ్వాలని ఓటర్లను కోరారు. ప్రస్తుత ఎన్నికల నిమిత్తం బారాస అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ నూతన మేనిఫెస్టో ద్వారా భవిష్యత్తులో ప్రవేశపెట్టబోయే ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ నాలుగున్నర ఏళ్ల కాలంలో ఇల్లందు మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరిగిందని, గతంతో పోలిస్తే ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తుందని అభివృద్ధిని చూసి పట్టం కట్టాలని ప్రజలను కోరారు. ఇప్పటికే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రతి కార్యకర్తకు అండగా నిలిచారని తెలియజేశారు. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇల్లందు నియోజకవర్గంలో ఉన్నప్పుడు వేయబడిన ప్రధాన రహదారి సమస్యని ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్డు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పురపాలక ఐటి శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లి, నేడు మన తెలంగాణ రాష్ట్రంలో మన ఇల్లందు పట్టణంలోని ప్రధాన రహదారిని నిర్మించుకోవడం జరిగిందని అంతేకాకుండా ఎన్నో ఎళ్లుగా చిరకాల వాంఛగా ఉన్నా బస్ డిపో ని కూడా సాధించుకోవడం కూడా జరిగిందని, మీ మీ వార్డులలో కూడా నెలకొన్న ఎన్నో సమస్యలను కూడా మున్సిపల్ పాలకవర్గం ద్వారా నెరవేర్చుకోగలిగామని ప్రజలకు గుర్తు చేశారు.





వారంటీ లేని గ్యారెంటీ కార్డులు మనకు అవసరం లేదని ప్రతి ఇంటికి సంక్షేమాన్ని తీసుకు వెళుతూ ప్రతి ఇంటికి అండదండగా ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారు ఉన్నారని మరోసారి తనకు ఎమ్మెల్యే గా తనకు అవకాశాన్ని అందించి ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారిని మూడోసారి ముఖ్యమంత్రిని గా చేసి ఇల్లందు మున్సిపాలిటీని అదే విధంగా ఇల్లందు నియోజకవర్గాన్ని కూడా మరింత అభివృద్ధి పరంగా ముందుకు నడిపించేలా ప్రతి ఒక్కరు నడుం బిగించి ముందుకు కదలాలని ప్రజలను కోరారు.



## కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి

- జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య
- కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

**ఇల్లందు, అక్టోబర్30(కెరటం ప్రతినిధి)**

త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని,ఇందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య కోరారు. సోమవారం జరిగిన పట్టణ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ ఎన్ని దొంగ హామీలు ఇచ్చిన,చెప్పిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తారని ధీమా వ్యక్తంచేశారు. ఇటీవల సోనియాగాంధీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వార్డుల్లో వివరిస్తూ,బీఆర్ఎస్ పార్టీ మోసపూరిత వ్యూహంలో భాగమైన దళితభందు,బీసీ బంధు,గృహలక్ష్మి తదితర అంశాలతో ప్రజలను ఏవిధంగా మోసం చేస్తున్నారో ప్రజల్లో అవగాహన తీసుకురా వాలని పిలుపునిచ్చారు. ఎలాగైనా బిఆర్ఎస్ మూడవసారి గద్దెనెక్కటానికి చేస్తున్న కుట్రలు పసిగడుతూ రానున్న ఎన్నికల్లో ఇల్లందు గడ్డపై ముచ్చటగా మూడవసారి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కోరారు. బీఆర్ఎస్ కుట్రలను ప్రజలకు తెలియజేసి వారిలో చైతన్యం తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్,మాజీ మున్సిపల్ చైర్మన్ యదళ్ళపల్లి అనసూర్య,ప్రధాన కార్యదర్శి మహ్మద్ జాఫర్,ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్,బీసీ సెల్ అధ్యక్షులు శంకర్,మున్సిపల్ కౌన్సిలర్ పత్తి స్వప్న, ఐఎన్టియూసీ నాయకులు జగన్నాథం,మహబూబ్,నాయకులు ఐజాక్, జెట్టి కిషోర్, సయ్యద్ మియా,జీవీ భద్రం, నంద కిషోర్,వెంకట నారా యణ, చిన్న శ్రీను,కొండూరు చిన్నా,నీలపు రమేష్,పెద్దినేని హరిబాబు, దుర్గా, సతీష్,మహిళా నాయకురాళ్ళు చంచమ్మ, సువర్ణ, వెంకటలక్ష్మీ, నిర్మల, స్వరూప, మదారమ్మ, సరస్వతి, సునిత, సరోజ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో 'విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు'

**శామ్, అక్టోబర్30(కెరటం ప్రతినిధి)**

సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ మరియు సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ డైరక్టర్ ఎన్.శ్రీధర్, ఐఏఎస్ ఆదేశాల మేరకు ఈ నెల 30.10.2023 నుండి నవంబర్ 05.11.2023 వరకు సింగరేణి కంపెనీ వ్యాప్తంగా అన్ని ఏరియాల గనులు, డిపార్ట్మెంట్లలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించటం జరుగుతుంది. అందులో భాగంగా సోమవారం సింగరేణి ప్రధాన కార్యాలయములో జరిగిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంస్థ డైరెక్టర్(ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, విశిష్ట అతిధిగా డైరక్టర్(పి అండ్ పి) జి.వేంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. "అవినీతిని తిరస్కరించండి.. దేశం పట్ల నిబద్ధత కలిగి ఉండండి అనే నినాదం ఈ సంవత్సరం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ముఖ్యోద్దేశమని, ఈ సంవత్సరం విజిలెన్స్ అవగాహనా వారోత్సవాల ప్రారంభానికి ముందునుండే అనగా 16.08.2023 నుండి 15.11.2023 వరకు ముందస్తు కార్యక్రమాల నిర్వహించుకుంటున్నామని, అందులో భాగముగా ప్రజా ప్రయోజనాల వెల్లడి, సమాచారం ఇచ్చువారి రక్షణపై సింగరేణి వ్యాప్తముగా అవగాహన కల్పించటం జరుగుతోంది. మన సంస్థలోని ఉద్యోగులందరూ నిబంధనల మేరకు పనిచేస్తూ తమ విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ సంస్థలోని ఉద్యోగులు తమ చుట్టు ప్రక్కల జరిగే అవినీతి అక్రమాలపై ఉదాసీన వైఖరి చూపకుండా, సంబంధిత ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకొచ్చి అట్టి వాటిని మొగ్గదశలోనే అరికట్టే విధంగా సంస్థకు సహకరించాలని కోరారు.




డైరక్టర్(పి అండ్ పి) జి.వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పారదర్శకత మరియు జవాబుదారీతనం పెంపొందించుకొని అవినీతి రహిత సమాజాన్ని నిర్మించుకోవాలని, ఉద్యోగులు తమ కోరికలను నియంత్రించడం ద్వారా అవినీతికి దూరంగా ఉండగలరు అని తెలిపారు. అవినీతి వలన జరిగే దుష్ప్రభావాల గురించి పౌరులకు అవగాహన కల్పించాలని దీని ద్వారా మన సమాజం మెరుగుపడి ఉత్తమ ఫలితాలు వస్తాయని ఇదే ఈ విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా సంస్థలోని ఉద్యోగులందరూ వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరు చైతన్యవంతులై అవినీతిని నిర్మూలించటానికి తమవంతు సహాయ సహకారాన్ని అందించాలని కోరారు. అనంతరం అడిషనల్ మేనేజర్ విజిలెన్స్ జి.రాజేందర్ రెడ్డి సమగ్రతా ప్రతిజ్ఞ ను ఉద్యోగులతో చేయించారు. ఈ కార్యక్రమములో డైరెక్టర్ ఈ %ం%ఎం (శ్రీ డి.సత్యనారాయణ రావు, డైరక్టర్(పి అండ్ పి) జి.వేంకటేశ్వర రెడ్డితో పాటు జిఎం (సిపిపి) జక్కం రమేష్, జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్సి కె. బసవయ్య, జిఎం విజిలెన్స్ (ఈ అండ్ ఎం) కే.ప్రసాద రావు, జిఎం(ఐటి) జి. రామ్ కుమార్ రావు, కార్పోరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, విజిలెన్స్ ఆఫీసర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

# మార్పు దిశగా అడుగులు వేయాలి

- నిర్ణయాత్మక శక్తిగా యువ ఓటర్లు
- బీఎస్పీ కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్
- కొత్త సూరారం,పాత సూరారం, రెడ్డిగూడెం, పాండురంగపురం, తవిశాలగూడెం గ్రామాలలో ప్రచారం



**పాల్వంచ రూరల్, అక్టోబర్30(కెరటం ప్రతినిధి)**

మూస ధోరణిలో ఓట్లు వేయకుండా కొత్తగూడెం అభివృద్ధి కోసం మార్పు దిశగా ఓటర్లు అడుగులు వేయాలని బీఎస్పి కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు మన కొత్తగూడెం-మన కామేష్ కార్యక్రమంలో భాగంగా ఆయన ఆదివారం పాల్వంచ మండల పరిధిలోని కొత్త సూరారం,పాత సూరారం, రెడ్డిగూడెం, పాండురంగ పురం, తవిశాలగూడెం గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినూత్న రీతిలో సామిల్లు వద్ద చెట్టు దుంగలను కట్ చేస్తూ,మేషన్ పనిచేస్తున్న కూలీలతో మాట్లాడుతూ,గ్రామంలో ఉన్న చిన్న,పెద్ద వారితో మాట్లాడుతూ సూరారం, పాండు రంగపురం చర్చిలో ప్రార్థనల్లో పాల్గొని ప్రచారాన్ని ముమ్మరంగా సాగించారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి చేస్తామని చెప్పిన నాయకుల మాటలను వినీ వినీ కొన్ని తరాలు చేష్టలుడిగిపోయి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎంతో అద్భుతంగా ఊహించుకున్న కొత్తగూడెం అభివృద్ధి కొంతమంది స్వార్థం వల్ల అట్టడుగు స్థాయికి వెళ్లిపోయిందని అన్నారు.మౌలిక వసతులు,కనీస సౌకర్యాలు కూడా లేని గ్రామాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయని విమర్శించారు.నియోజకవర్గ ప్రజలను కేవలం ఓటర్లుగా చూస్తున్నారు తప్ప వారికి కావలసిన వాస్తవ సౌకర్యాలను కనీస వసతులను కల్పించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అదే విధంగా నూతనంగా ఓటర్లుగా నమోదు చేసుకున్న యువత పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో ఒక నిర్ణయాత్మక శక్తిగా ఎదగబోతోందని జోస్యం చెప్పారు.మూస ధోరణి ముసలి నాయకులను ఎన్నుకునేందుకు కొత్తతరం ఓటర్లు ఏమాత్రం ఆసక్తిగా లేరని అన్నారు.పుట్టిన నేలపై మమకారం పెంచుకున్న వాళ్లు ఖచ్చితంగా ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే నాయకుల వైపే ఉంటారని అన్నారు.ఆ దిశగా బీఎస్పీ పార్టీ ఎక్కడ ప్రచారం నిర్వహించినా ప్రజలు స్వచ్ఛందంగా తమ మద్దతును పలుకుతున్నారని తెలిపారు.భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో సైతం అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకొని కొత్తగూడెం రూపురేఖలను మార్చాలని తనను కోరుతున్నారని కామేష్ తెలిపారు.రానున్న ఎన్నికల్లో అభివృద్ధి నినా దాన్ని ముందుకు తీసుకు వెళ్లడంతో పాటు అందులో ప్రజలను సైతం భాగస్వామ్యం చేయడం జరుగు తుందని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్,అసెంబ్లీ మహిళ అధ్యక్షురాలు కెతిని కుమారి,కోలా మల్లికా, యర్రం శట్టి రాజేశ్వరీ,ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు





# ఇల్లందు,పినపాక బరిలో ఎన్డి అభ్యర్థులు




**ఇల్లందు,అక్టోబర్30(కెరటం ప్రతినిధి)**

ఇల్లందు పినపాక బరిలో ఎన్డీ ఉమ్మడి అభ్యర్థులు పోటీ చేయనున్నట్లు సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు సాదినేని వెంకటేశ్వరరావు,కోటేశ్వర రావు,ఆవునూరి మధులు తెలిపారు.సోమవారం పట్టణంలోని స్థానిక ఎన్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ..ఇల్లందు అసెంబ్లీకి మాణిక్యారం సర్పంచ్ మోకాళ్ళ కృష్ణ,పినపాక అసెంబ్లీకి బాటన్న వారసుడు ఈసం కృష్ణలు పోటీలో ఉండనున్నట్లు తెలిపారు.బిజెపి బీఆర్ఎస్ ప్రజా,రైతాంగ వ్యతిరేక విధానాలను అడ్డుకునేందుకు విప్లవ పార్టీల అంతా కలిసి ఉమ్మడి అభ్యర్థులను రంగంలోకి దింపుతున్నట్లు తెలిపారు.కేంద్రంలో బిజెపితో దోస్తీ కడుతూ రాష్ట్రంలోని తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ను గద్దె దింపేందుకు ప్రజలంతా ఏకతాట పైకి రావాల్సిన అవసరం ఉందన్నారు.గతంలో ఇక్కడ ఇద్దరు వ్యక్తులను నమ్మి ఓట్లేస్తే అభివృద్ధి పేరిట అధికార పార్టీలో చేరి అవినీతి అక్రమాలకు పాల్పడుతూ వారి సొంత ఆస్తులు మూటగట్టుకు న్నారని ఆరోపించారు.ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన ఈ వ్యక్తులను మరోసారి ఓటు వేయొద్దు అన్నారు.దున్నేవాడికే భూమి పోడు భూములపై హక్కు పట్టాలు,సొంత ఇండ్లు,ఇల్లందు రెవెన్యూ డివిజన్ తో పాటు కొమరారం,బోడు కొత్త మండలాల ఏర్పాటు అంశంతో న్యూ డెమోక్రసీ అభ్యర్థులు పోటీలో దిగనున్నట్లు తెలిపారు.ఈ సమావే శంలో గౌని ఐలయ్య,గుండాల ఎంపిపి ముక్తి సత్యం,ఐలయ్య వెంకన్న, సీతారామయ్య, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను నిలదీయండి

**ఇల్లందు,అక్టోబర్30(కెరటం ప్రతినిధి)**

విద్యారంగాన్ని విస్మరించి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పాలక ప్రభుత్వాల అభ్యర్థులను అడుగడుగునా నిలదీయాలని ఎన్నికల్లో విద్యారంగాన్ని ఎలా అభివృద్ధి చేస్తారో ఆయ పార్టీలు మేనిపెస్టోలో చెప్పాలని పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.సంధ్య, కాంపాటి పృధ్వీ డిమాండ్ చేశారు.ఇల్లందు పట్టణం ఎల్లన్న మెమోరియల్ ట్రస్ట్ భవనంలో సోమవారం జరిగిన జిల్లా కమిటీ సమా వేశంలో వారు పాల్గొని మాట్లాడారు.ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊత మిచ్చే నిర్ణయాలు తీసుకొంటున్నారని,రాష్ట్రంలో ప్రస్తుతం పేద, బడుగు, బలహీన వర్గాలకు విద్యా అందరికీ సమానంగా అందే పరిస్థితి లేదని అందరికి సమాన విద్యను అందిస్తూ విద్యారంగానికి అధిక నిధులు కేటా యించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పి డి యస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు బానోత్ నరేందర్, యాగంటి వంశీ వర్ధన్, రంగవల్లి, తరున్, బి.సాయి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరోమారు మానవత్వం చాటుకున్న అమ్మ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్

**ఇల్లందు,అక్టోబర్30(కెరటం ప్రతినిధి)**

ఎన్నో ఏళ్ళుగా సేవే లక్ష్యం అనే నినాదంతో ప్రజల మధ్యే ఉంటూ..ఆపదలో ఉన్నవారికి మేము ఉన్నాం అంటూ..భరోసా కల్పిస్తున్న అమ్మ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ మరోమారు మానవత్వాన్ని చాటుకుంది.పట్టణానికి చెందిన వట్టం రాజు అనుషల కుమార్తె ప్రణీత గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్ ఆసుపత్రిలో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ట్రస్ట్ సభ్యులు సోమవారం చిన్నారి వైద్య ఖర్చులు నిమిత్తం రూ.10 వేల నగదును అందజేయడం జరిగిందని చైర్మన్ పల్లెర్ల చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి రజినీకాంత్,ట్రస్ట్ సభ్యులు ఏలుగురి నగేష్,కలవల ప్రవీణ్ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చిన్నారి అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఇప్పటికే చిన్న పాపను కోల్పోయి దుఃఖంలో ఉన్న వారికి పెద్దపాప ఆరోగ్య పరిస్తితి బాగా లేకపోవడం బాధాకరం అన్నారు.దాతలు మరింత మంది ముందుకొచ్చి చిన్నారికి సహాయం చేయాలని కోరారు.

## ఎన్ఆర్ఏఐ చాప్టర్ హెడ్‌గా సంపత్ తుమ్మల

- అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం
- సినీ ప్రముఖులు అల్లరి నరేష్, అడివి శేష్, నందిని రెడ్డి, రవితేజ రావూరిచే సభ్యులకు, రక్తదాతలకు సత్కారం

**హైదరాబాద్, అక్టోబర్30(కెరటం ప్రతినిధి)**

ఐదు లక్షలకు పైగా ఉన్న రెస్టారెంట్లు, క్యూఎస్ఆర్లు, బార్లు, క్లౌడ్ కిచెన్లు, క్యాటరింగ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఇండియన్ రెస్టారెంట్ ఇండస్ట్రీ వాయిస్ అయిన 'నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా' (ఎన్ఆర్ఏఐ) హైదరాబాద్ చాప్టర్ హెడ్ గా సంపత్ తుమ్మల (ది స్పైసీ వెన్యూ) ఎన్నికయ్యారు. ఇంతకుముందు ఈ పదవిని చెఫ్ శంకర్ కృష్ణమూర్తి నిర్వహించారు. శంకర్ కృష్ణమూర్తి, కవితా మంత జాతీయ మేనేజింగ్ కమిటీ సభ్యులుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని సేజ్ ఫార్మ్ కేఫ్‌లో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి 120 మంది రెస్టారెంట్ సభ్యులు, సిబ్బంది, పరిశ్రమలోని వ్యక్తులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సినీ ప్రముఖులు అల్లరి నరేష్, అడివి శేష్, నందినీరెడ్డి, రవితేజ రావూరి కమిటీ సభ్యులను, రక్తదాతలను సన్మానించారు. ఈ శిబిరం నుంచి సేకరించిన రక్తాన్ని ఆరోహి బ్లడ్ సెంటర్ కు అందజేశారు.

